భారతీయ రిజర్వు బ్యాంకు

RESERVE BANK OF INDIA

www.rbi.org.in

నవంబర్ 09, 2017

**భారతీయ రిజర్వ్ బ్యాంక్ చే, కరాడ్ జనతా సహకారి బ్యాంక్ లిమిటెడ్ (Karad Janata Sahakari Bank Ltd.) కరాడ్, సతారా జిల్లా, మహారాష్ట్ర కు నిర్దేశాల జారీ**

కరాడ్, సతారా జిల్లా, మహారాష్ట్ర లోని 'ది కరాడ్ జనతా సహకారి బ్యాంక్ లిమిటెడ్ (Karad Janata Sahakari Bank Ltd.)' ను భారతీయ రిజర్వు బ్యాంక్ తమ ఆదేశాల (vide directive DCBS/CO.BSD-I/D-4/12.22.126/2017-18 తేదీ నవంబర్ 07, 2017) క్రిందకు తీసుకొచ్చింది. ఈ ఆదేశాల ప్రకారం, డిపాజిటుదార్లు తమ పొదుపు ఖాతా, కరెంట్ ఖాతా లేక ఏదేని పేరుతో పిలువబడే ఇతర డిపాజిట్ ఖాతాల మొత్తం నిల్వనుంచి కేవలం రూ.1000/- (వెయ్యి రూపాయలు మాత్రమే) ఉపసంహరించడానికి, ఆర్.బీ.ఐ. ఆదేశాల షరతులకు లోబడి, అనుమతించబడతారు. నవంబర్ 07, 2017 వ తేదీన నోటీపై చేసిన ఆదేశాల ప్రకారం, ది కరాడ్ జనతా సహకారి బ్యాంక్ లిమిటెడ్ (Karad Janata Sahakari Bank Ltd.) వారు భారతీయ రిజర్వ్ బ్యాంక్ లిఖితపూర్వక అనుమతిపొందనిదే, అప్పులు, రుణాలు ఇవ్వరాదు మరియు నవీకరించారాదు; కొత్త పెట్టుబడులు పెట్టరాదు; అప్పులు తీసుకొనుట, క్రొత్త డిపాజిట్లు అంగీకరించడంతో సహా, ఎటువంటి రుణభారం స్వీకరించరాదు; వారి విధులు, బాధ్యతలు నేరవేర్చుటలో గాని ఇంకే విధంగాగాని, నగదు చెల్లించుట, చెల్లింపుకై అంగీకరించుట చేయరాదు; ఎటువంటి రాజీ, సర్దుబాటు ఒప్పందములు కుదుర్చుకోరాదు; వారి ఆస్తులను, సంపత్తులను అమ్మరాదు, బదిలీ గాని ఇంకే విధంగాగాని చేయరాదు.

ఈ పై నిర్దేశాలు జారీ చేయబడిన కారణంగా బ్యాంక్ లైసెన్స్ రద్దుచేసినట్లుగా ఎంతమాత్రం భావించరాదు. వారి ఆర్థిక పరిస్థితి మెరుగయ్యేవరకుకొన్ని నిబంధనలతో బ్యాంకు తమ , కార్యకలాపాలను కొనసాగిస్తుంది. **పరిస్థితులను బట్టి రిజర్వు బాంక్ తమ ఆదేశాలలో మార్పు చేసే అవకాశాన్ని పరిశీలించవచ్చును .**

బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949 సెక్షన్ 35 A, సబ్-సెక్షన్ (1), రెడ్ విత్ సెక్షన్ 56 నిబంధనల ప్రకారం సంక్రమించిన ఆధికారాలతో రిజర్వ్ బ్యాంకు చే ఈ ఆదేశాలు విధించబడ్డాయి. ఆదేశాల నకలును ఆసక్తి గల ప్రజల పరిశీలనార్థం బ్యాంకు పరిసరాలలో ఉంచడం జరుగుతుంది.

అజిత్ ప్రసాద్

ప్రెస్ రిలీజ్: 2017-2018/1292.

అసిస్టెంట్ అడ్వైజరు